


అధ్యక్షులు థామస్ ఎస్. మాన్సన్ చేత

# పశ్చాత్తాపము యొక్క వరము

“సామాన్యత నుండి సమర్థతకు, వైఫల్యమునుండి విజయానికి వర్థిల్లుట మన బాధ్యత,” అధ్యక్షులు థామస్ ఎస్. మాన్సన్ బోధించారు. “మనకై మనం ఉత్తమంగా మారటం మన పని. మనకు దేవుని యొక్క గొప్ప వరాలలో ఒకటి, ఏ వైఫల్యము ఎప్పటికీ అంతిమము కానవసరం లేదు.”1

తీర్మానాలు మరియు లక్ష్యములతో క్రొత్త సంవత్సరము ఆగమనమును తరచుగా మనము చేరుస్తాము. మెరుగుపరచుకొనుటకు, మార్చుకొనుటకు, తిరిగి ప్రయత్నించుటకు మనము తీర్మానిస్తాము. బహుశా మనము తిరిగి ప్రయత్నించగల అతి ముఖ్యమైన విధానము “పశ్చాత్తాపము యొక్క వరము” అని అధ్యక్షులు మాన్సన్ పిలిచిన దానిని హత్తుకొనుట ద్వారా.

ఆయన సంఘ అధ్యక్షులు అయినప్పటినుండి క్రింది ముఖ్యాంశాలలో, “మన పాపముల కొరకు క్షమాపణను పొందునట్లు, మరియు మన హృదయాలు పరిశుద్ధపరచబడునట్లు క్రీస్తు యొక్క ప్రాయశ్చిత్తః రక్తమును అన్వయించుకోమని”3 అధ్యక్షులు థామస్ ఎస్. మాన్సన్ మనకు సలహా ఇచ్చారు.

### క్షమాపణ యొక్క అద్భుతము

“మనమందరం సరికాని ఎంపికలు చేస్తాము. అటువంటి ఎంపికలను మనము సరిచేసుకోని యెడల, దానిని చేయటానికి అక్కడ ఒక మార్గముంటుందని నేను మీకు అభయమిస్తున్నాను. ఆ ప్రక్రియ పశ్చాత్తాపమని పిలవబడింది. మీ తప్పులు సరిదిద్దుకోమని నేను మిమ్మల్ని వేడుకుంటున్నాను. ఆ దీవించబడిన వరమును మీకు, నాకు ఇవ్వటానికి మన రక్షకుడు చనిపోయాడు. మార్గము సులభమైనది కానప్పటికిని, వాగ్దానము వాస్తవమైనది: ‘మీ పాపములు రక్తమువలే ఎఱ్ఱనివైనను అవి హిమము వలె తెల్లబడును’ (యెషయా 1:18). ‘మరియు ప్రభువైన, నేను వాటిని ఇక ఎన్నటికీ జ్ఞాపకము చేసుకొనను.’ (సి మరియు ని 58: 42). మీ నిత్యజీవమును అపాయములో ఉంచకుము. మీరు పాపము చేసిన యెడల, మీరు ఎంత త్వరగా మీ మార్గమునకు తిరిగి వస్తే, అంత త్వరగా మీరు క్షమాపణ యొక్క అద్భుతము నుండి వచ్చు మధురమైన శాంతిని మరియు ఆనందమును కనుగొంటారు.”4

### మార్గమునకు తిరిగి వెళ్ళుట

“మనము తెలివిగా ఎంపిక చేసుకోవాలనుట అత్యవసరమైనప్పటికిని, మనము అవివేకమైన ఎంపికలు చేసే సమయాలుంటాయి. మన రక్షకుని చేత అందించబడిన పశ్చాత్తాపము యొక్క వరము, మన గమన అమరికలను సరిదిద్దుకొనుటకు మనకు సాధ్యపరచును, ఆవిధంగా మనము వెదకు సిలెస్టియల్ మహిమకు మనల్ని నడిపించు మార్గమునకు మనము తిరిగి రాగలము.”5

### తిరిగివచ్చు మార్గము

“మీలో ఎవరైన మీ ప్రయాణములో తొట్రిల్లిన యెడల, తిరిగి వచ్చుటకు మార్గమున్నదని నేను మీకు అభయమిస్తున్నాను. మార్గము కష్టమైనది అయినప్పటికిని, మీ నిత్య రక్షణ దానిపై ఆధారపడియున్నది. మీ ప్రయత్నాల కంటే ఎక్కువ యోగ్యత గలది ఏమున్నది? పూర్తిగా పశ్చాత్తాపపడుటకు అవసరమైన మెట్లను ఇక్కడే, ఇప్పుడే తీసుకొనుటకు తీర్మానించమని నేను మిమ్మల్ని వేడుకుంటున్నాను. మీరెంత త్వరగా ఆవిధంగా చేస్తే, అంత త్వరగా మీరు యెషయాలో మాట్లాడబడిన శాంతి, ప్రశాంతతను మరియు అభయమును అనుభూతిచెందుతారు(యెషయా 1:18).”6

### జనులు మారగలరు

“మనుష్యులు మారవచ్చని మనము మనస్సులో ఉంచుకోవాల్సినవసరం ఉన్నది. వారు తమ చెడు అలవాట్లను విడిచిపెట్టగలరు. వారు అతిక్రమమునుండి పశ్చాత్తాపపడగలరు. వారు యాజకత్వమును యోగ్యతగా వహించగలరు. మరియు వారు ప్రభువును శ్రద్ధగా సేవించగలరు.”7

### తిరిగి శుద్ధులగుట

“మీ జీవితంలో ఏదైన తప్పు ఉన్నయెడల, మీకు ఒక మార్గము తెరవబడింది. అవినీతి ఏదైనా మానివేయుము. మీ బిషప్పుతో మాట్లాడుము. సమస్య ఏదైనప్పటికిని, అది సరియైన పశ్చాత్తాపము ద్వారా సరిచేయబడవచ్చు. మీరు మరొకసారి శుద్ధిగా కాగలరు.”8

రక్షకుని యొక్క ఆవశ్యకమైన పాత్ర

"(రక్షణ) ప్రణాళికకు ఆవశ్యకమైనది మన రక్షకుడైన యేసు క్రీస్తు. ఆయన ప్రాయశ్చిత్తః త్యాగము లేకుండా, అందరూ తప్పిపోతారు. అయినప్పటికినీ, ఆయనయందు మరియు ఆయన మిషను యందు నమ్మకముంచుట సరిపోదు. మనము పని చేయాలి, నేర్చుకోవాలి, పరిశోధించాలి, ప్రార్థించాలి, పశ్చాత్తాపపడాలి మరియు మెరుగుపరుచుకోవాల్సినవసరమున్నది. మనము దేవుని యొక్క శాసనములను తెలుసుకోవాలి మరియు వాటిని జీవించాలి. మనము ఆయన రక్షించే విధులను పొందాల్సినవసరమున్నది. ఆవిధంగా చేయుట వలన మాత్రమే మనము నిజమైన, నిత్యమైన, సంతోషమును పొందుతాము."9

వివరణలు


1. "The Will Within," *Ensign*, May 1987, 68.
2. "Choices," *Liahona*, May 2016, 86.
3. మోషైయ 4:2.
4. "The Three Rs of Choice," *Liahona*, Nov. 2010, 69.
5. "Choices," 86.
6. "Keep the Commandments," *Liahona*, Nov. 2015, 85.
7. "See Others as They May Become," *Liahona*, Nov. 2012, 68.
8. "Priesthood Power," *Liahona*, May 2011, 67.
9. "The Perfect Path to Happiness," *Liahona*, Nov. 2016, 80–81.


---

ఈ సందేశమునుండి బోధన

మనమందరము అపరిపూర్ణులము---యేసు క్రీస్తు యొక్క త్యాగము ద్వారా సాధ్యపరచబడిన పశ్చాత్తాపము యొక్క వరము ద్వారా మాత్రమే మనము పాపమునుండి శుద్ధి చేయబడగలము మరియు మన జీవితాలను మెరుగుపరచుకొంటాము. మనము పశ్చాత్తాపము ద్వారా ఎలా "మన గమన అమరికను సరిదిద్దాలో" మీరు బోధించు వారితో చర్చించుటకు భావించుము. వారి జీవితాలలో వారు చేసిన మంచి మార్పుల ద్వారా పరలోక తండ్రి మరియు యేసు క్రీస్తుకు దగ్గరగా వారు ఎలా భావించారు? క్రొత్త సంవత్సరం కొరకు ఆత్మీయ తీర్మానములను వ్రాయుటకు మరియు ఒక స్నేహితులు, సహవాసి, లేక వారి పురోభివృద్ధి కొరకు మిగిలిన కుటుంబ సభ్యునికి జవాబుదారిగా ఉండుటకు ఆత్మీయ తీర్మానములను వ్రాయుటకు మీరు ఆహ్వానించవచ్చు.

## యువత

### పశ్చాత్తాపపడుటకు తీర్మానము

"సామాన్యత నుండి సమర్థతకు, వైఫల్యమునుండి విజయానికి లేచుట మన బాధ్యత, మనకై మనం ఉత్తమంగా మారటం మన పని" అని అధ్యక్షుని మాన్సన్ వివరించారు. అనేకమంది జనవరిని లక్ష్యములు చేయుటకు మరియు మెరుగుపరచుకొనే తీర్మానములు చేయుటకు, ఎక్కువగా చిరునవ్వు నవ్వి, ఆరోగ్యకరమైనవి భుజించుట, లేక ఒక క్రొత్త నైపుణ్యమును నేర్చుకొనుటకు అంకితమిస్తారు. ఈ లక్ష్యములు మీ మేలు కొరకు మారుటకు మీకు సహాయపడుచుండగా, మారుటకు శ్రేష్టమైన మార్గము పశ్చాత్తాపము.

పశ్చాత్తాపము కష్టమైనదైనప్పటికిని, అది ఒక వరము! మన పాపముల కొరకు పశ్చాత్తాపపడుట ద్వారా యేసు క్రీస్తుపై మనము ఆధారపడినప్పుడు, మనము ఎదుగుతాము మరియు వృద్ధిచెందుతాము. "(రక్షణ) ప్రణాళికకు ఆవశ్యకమైనది మన రక్షకుడైన యేసు క్రీస్తు. ఆయన ప్రాయశ్చిత్తః త్యాగము లేకుండా, సమస్తము తప్పిపోవును." పశ్చాత్తాపము ద్వారా, మీరు మీ పాపముల నుండి శుద్ధి చేయబడి మరియు ఆయనవలె అగుటకు వృద్ధి చెందవచ్చును.

రక్షకుని వలే అగుట నుండి మిమ్మల్ని నిలిపివేయు దానిగురించి ఆలోచించుము. అది మీ భాషా? మీ స్నేహితులు లేక కుటుంబము మీరేలా ఆదరిస్తున్నారు? మీరు మెరుగుపరచాల్సిన దానిగురించి ఆలోచించిన తరువాత, పరలోక తండ్రికి ప్రార్థించుము మరియు మారాలనే మీ కోరికను వ్యక్తపరుచుము. ఆయన ప్రాయశ్చిత్తఃము యొక్క శక్తి ద్వారా, యేసు క్రీస్తు మీ బలహీనతలు మెరుగుపరుచుకొనుటకు మీకు సహాయపడగలరు. అధ్యక్షులు మాన్సన్ బోధించినట్లుగా, "మన రక్షకుని చేత అందించబడిన పశ్చాత్తాపము యొక్క వరము, మన గమన అమరికలను సరిదిద్దుకొనుటకు మనకు సాధ్యపరచును."

క్రొత్త సంవత్సరము కొరకు లక్ష్యములు మనము ఎదగటానికి సహాయపడగా, మార్చుకొనుటకు శ్రేష్టమైన విధానము పశ్చాత్తాపము.

lds.org/go/1186 వద్ద "పశ్చాత్తాపము గురించి ఎనిమిది అపోహలు" కూడ చూడుము.

## పిల్లలు

### పశ్చాత్తాపము ఒక వరము

పశ్చాత్తాపము యొక్క వరము మనము చూడగల లేక తాకగల బహుమానము కాదు. బదులుగా, అది మీరు అనుభూతిచెందగల ఒక వరము. దీని అర్థమేమనగా, మనము తప్పుడు ఎంపికలు చేసినప్పుడు, మనము పశ్చాత్తాపపడి, శాంతిని మరియు సంతోషమును మరలా అనుభూతి చెందగలము.

పరలోక తండ్రి మరియు యేసు ఎల్లప్పుడు మనము పశ్చాత్తాపపడుటకు సహాయపడతారు. పశ్చాత్తాపము యొక్క వేర్వేరు మెట్లతో వెళ్ళుటకు ఒక చిత్రమును గీయుము.

మనము విచారిస్తాము.

మనము పరలోక తండ్రికి ప్రార్థిస్తాము, జరిగిన దానిని ఆయనకు చెప్పుము, మరియు తరువాతసారి మంచి ఎంపిక చేయుటకు ఆయన సహాయము కొరకు అడుగుము.

మనము క్షమించమని అడుగుతాము మరియు దానిని సరి చేయుటకు ప్రయత్నిస్తాము.

మనము క్షమించబడ్డామని శాంతిని అనుభవిస్తాము మరియు తెలుసుకుంటాము.

© 2018 చే అన్ని హక్కులు కలిగియున్నది. అమెరికాలో ముద్రించబడింది. ఆంగ్ల ఆమోదము: 6/17. అనువాద ఆమోదము: 15045 421 యొక్క అనువాదము

# ఏ సమయంలోనైనా, ఎక్కడైనా, ఏవిధంగానైనా ఆమెతో సన్నిహితంగా ఉండుము.

దర్శించి బోధించుట పరిచర్య గూర్చినది. యేసు ఎక్కడైనా మరియు ఎప్పుడైనా పరిచర్య చేసాడు. మనము ఆవిధంగా చేయగలము.

విశ్వాసము, కుటుంబము, ఉపశమనము

"పరిచర్య చేయుట" సేవ చేయుట, శ్రద్ధ తీసుకొనుట, లేక మరొకరి యొక్క సంతోషమునకు తోడ్పడుటకు సహాయపడుట. దర్శించు బోధన మనము దర్శించు వారికి పరిచర్య చేయుటకు విధానాలను కలిగియున్నది. యేసు క్రీస్తు మనందరికీ---ఎక్కడైన మరియు ఎప్పుడైనా పరిచర్య చేసారు. ఆయన 5,000 మందికి ఆహారమిచ్చారు, తమ సహోదరుడిని కోల్పోయిన, మార్త, మరియలను ఓదార్చెను, మరియు బావి వద్ద స్త్రీకు బోధించెను. ఆయన మనఃపూర్వకమైన ప్రేమ వలన ఆయన దానిని చేసారు.

దర్శించు బోధకులుగా, ఆయన మాదిరిని అనుసరిస్తూ, ఆ ప్రేమ మనము చేయు సమస్తమునకు పునాది అని గుర్తుంచుకొనుచూ, మనము దర్శించే ప్రతీ సహోదరీని ఎరిగి, ప్రేమించగలుగుతాము. ఆమెకు ఎలా సేవ చేయాలి మరియు ఆమె విశ్వాసమును బలపరచుకొనుటకు ఎలా సహాయపడాలో ప్రేరేపణ కొరకు మనము ప్రార్థించినప్పుడు, "(మన) సహవాసులుగా ఉండుటకు దూతలు ఆటంకపరచబడరు."1

1842 నుండి నేటి వరకు ఉపశమన సమాజము యొక్క సంస్థనుండి, స్త్రీల యొక్క పరిచర్య జీవితాలను దీవించెను. ఉదాహరణకు, 82 సంవత్సరాల వృద్ధ విధవరాలైన జోయన్ జాన్సన్ మరియు ఆమె దర్శించి బోధించు సహవాసి, తమ పొరుగున ఉన్న 89 సంవత్సరాల ఆమెకు దర్శించి బోధిస్తున్నారు. తమ పొరుగామెకు నెలకు ఒకసారి మాత్రమే వారి అవసరము సరిపోదని వారు చూడగలిగారు, కనుక వారు ఆమెను ప్రతీ వారము లేక ఫోను ద్వారా చూడసాగారు.

మిగిలిన దర్శించు బోధకులకు, సందేశాన్ని లేక ఈ-మెయిల్ పంపటం ప్రోత్సాహకరమైనది చేయుట ఆ నెల ఆ సహోదరికి ఉత్తమమైనది. వ్యక్తిగత సంధానములు చేయటం మరియు ప్రేమగల స్వభావముతో వినుట దర్శించు బోధన యొక్క సారము. ఆధునిక సాంకేతిక విద్య మరియు సమయము గౌరవించు ముఖాముఖి సందర్శనలు మనము ఎక్కడైన, ఎప్పుడైనా మరియు అనేక విధాలుగా చేయుటకు మనకు సహాయపడును.2 అదే యేసు చేసినట్లుగా పరిచర్య చేయుట.

వివరణలు


1. *Teachings of Presidents of the Church: Joseph Smith* (2007), 454.
2. See *Handbook 2: Administering the Church* (2010), 9.5.1.


దీనిని పరిగణించుము

దర్శించు బోధన కొరకు "ఏదీ ముఖ్యమో" చింతించుట మాని, బదులుగా తాను దర్శించు బోధకుల నుండి ప్రతీ సహోదరికి అవసరమైన దానిపై మనము ఎలా దృష్టిసారించగలము?

పరిచర్య చేయుట

ప్రత్యేక సందేశము కంటె మేలుగా, ప్రతీ నెల ఈ పేజీ ఒకరినొకరం ఎక్కు వ ప్రభావవంతంగా పరిచర్య చేయుటకు మనకు సహాయపడుటకు వేర్వేరు సూత్రమును చిత్రీకరించును. మీరు ప్రార్థించి, ప్రేరేపణను వెదకినప్పుడు, ఆత్మీయ సందేశమును మరియు ప్రతీ సహోదరికి అవసరమైన సేవను మీరు తెలుసుకుంటారు.

© 2018 చే అన్ని హక్కులు కలిగియున్నది. అమెరికాలో ముద్రించబడింది. ఆంగ్ల ఆమోదము: 6/17. అనువాద ఆమోదము: 15045 421 యొక్క అనువాదము